# ఏరువాక పున్నమి రైతుల పండుగ

## గ్రామ ధ్యక్షులు డబ్బా ఈరన్న,



నందవరం పల్లె వెలుగు జూన్29 నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో విస్తారమైన వర్షాలతో నదులన్నీ నిండి సిరుల పంటలు పండాలని రైతుల పండుగ రైతులందరికీ ఏరువాక పున్నమి శుభాకాంక్షలు తెలుపుతున్న గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న ఏరువాక పూర్ణిమ అనేది తెలుగు రాష్ట్రాల్లోని రైతులు వైభవంగా జరుపుకునే తొలి వ్యవసాయ పండుగ. జ్యేష్ఠశుద్ధ పూర్ణిమ రోజున తొలకరి జల్లుల ఆగమనంతో భూమిని పూజించి, నాగలి పట్టి పొలం పనులు ప్రారంభించడాన్ని ఏరువాక అంటారు. ఏరు అంటే నాగలి, వాక అంటే దున్నడం అని అర్థం. ఈ పండుగకు సంబంధించిన ముఖ్యమైన విశేషాలు వ్యవసాయానికి నాంది: కొత్త సంవత్సరం వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టే పర్వదినం. రైతులు భూదేవిని పూజించి, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని ప్రార్థిస్తారు. ఎద్దుల అలంకరణ ఈ రోజున తమను కష్టనష్టాల్లో ఆదుకునే ఎద్దులను శుభ్రంగా కడిగి, కొమ్ములకు రంగులు అద్ది, పూలతో అలంకరిస్తారు. నాగలి పూజ నాగలి, గొర్రు, పార తదితర వ్యవసాయ పరికరాలకు పసుపు, కుంకుమలు రాసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రత్యేక నైవేద్యాలు పొలంలో దుక్కి దున్నిన తర్వాత దేవునికి పొంగలి, పులగం వంటి వాటిని నైవేద్యంగా పెట్టి, పశువులకు తినిపిస్తారు. ఆచారాలు ఈ పర్వదినాన ఎద్దుల పందెం, బండలాగుడు పోటీలు వంటివి గ్రామీణ ప్రాంతాల్లో ఘనంగా జరుగుతాయి. ఈ పండుగ రోజునే ఇళ్లలో పనిచేసే జీతగాళ్ల సంవత్సరం ముగిసి కొత్త ఒప్పందాలు మొదలవుతాయి. పండుగ ప్రాముఖ్యతవేదాలలో ఈ పండుగను 'అనదుత్సవం' అని, విష్ణుపురాణం ఈ కార్యక్రమంలో ప్రజలు రైతులు మహిళలు చిన్నారులు టిడిపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# మధు లోహితను సన్మానించిన మంత్రి నారా లోకేష్



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 29: బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలలో చదివిన మధు లోహిత ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలలో స్టేట్ టాపర్ గా నిలిచింది. సీనియర్ బైపీసీలో 1000 మార్కులకు గాను 988 మార్పులు సాధించి రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాలల్లో టాపర్ గా నిలిచింది. సోమవారం విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మధులోహితను సన్మానించి సత్కరించారు. ఫలితాలలో అత్యంత ప్రతిభ క నపరిచిన విద్యార్థులను సన్మానించడంతోపాటు వారి తల్లిదండ్రులను సైతం అభినందిస్తూ మంత్రి లోకేష్ సత్కరించారు. ఈ సందర్భంగా 52,000 విలువచేసే లాప్టాప్ లను మంత్రి లోకేష్ అందజేశారు.

# ట్రాన్స్ఫార్మర్ రాగి వైర్ల దొంగలు అరెస్ట్.

## రూ.83,700 నగదు, 30 కేజీల రాగి వైర్లు స్వాధీనం.



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్, ఆదేశాల మేరకు, ఆళ్లగడ్డ డీఎస్పీ శ్రీనివాసరావు, కోవెలకుంట్ల సీఐ పి. హనుమంత నాయక్ పర్యవేక్షణలో రేవనూరు ఎస్ఐ ఎస్. ధనంజయులు, సీసీఎస్ సీఐ సురేష్ బృందాలు సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో ట్రాన్స్ఫార్మర్లలో రాగి వైర్లు దొంగిలిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు.

రేవనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వల్లంపాడు-- లింగాల గ్రామాల మధ్య వాటర్ ట్యాంక్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.83,700 నగదుతో పాటు 30 కేజీల రాగి వైర్లు స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టయిన నిందితులు మహారాష్ట్ర రాష్ట్రంలోని పరభణి జిల్లాకు చెందిన అంకుష్ అభిమాన్ భోస్లే (40), లిసంజయ్ లక్ష్మణ్ హర్‌గోంకర్ (24)లిగా పోలీసులు తెలిపారు. వీరు బండి ఆత్మకూరు, నంద్యాల తాలూకా, రేవనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ట్రాన్స్ఫార్మర్ రాగి వైర్ల దొంగతనాల్లో పాల్గొన్నట్లు విచారణలో తేలిందన్నారు. ఈ కేసులో మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉండగా, వారి కోసం గాలింపు కొనసాగుతోంది.

రైతుల ట్రాన్స్ఫార్మర్ దొంగతనం కేసులను త్వరితగతిన ఛేదించిన రేవనూరు పోలీసు సిబ్బంది, సీసీఎస్ బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.